TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదివారం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 174 | ఆదివారం 08 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



ఇ.20 పెట్రోల్‌పై మోదీ సమాధానం

చెప్పాల్సిందే: రాహుల్ గాంధీ..

ఇ.20 పెట్రోల్ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఇ20 పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం మొదలైంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీకి పలు సూటి ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారంటూ కేంద్రంపై ఎంపీ రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్‌లో 20 శాతం మాత్రమే ఇథనాల్ ఉందని కేంద్రం చెబుతుండగా.. వాస్తవంగా అంతకంటే ఎక్కువ మోతాదులో కలుపుతున్నట్లు ఆరోపించారు.



‘ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది’..

బీజేపీపై సోనియా విమర్శలు

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ వల్ల పన్నెండేళ్లుగా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల పనితీరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు లభించడం లేదన్నారు. ఈ నెల 10న తన ఆత్మకథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఓ ఆంగ్ల దినపత్రికకు ఇంటర్వూ ఇచ్చారామె.



మత్తుమందు ఇచ్చి లైంగిక దాడులు!

కేరళ డాక్టర్ కేసు కొత్త మలుపు

అత్యవసర వైద్యం పేరుతో ఫ్లాట్‌కు రప్పించి డాక్టర్‌ను చితకబాది దోపిడీ చేసిన కేసు కొత్త మలుపు తీసుకుంది. తనపై నటులు అతుల్య చంద్ర, బిబిన్ పెరుంబిలి దాడిచేసి రూ.3.5 లక్షల విలువైన వస్తువులు లాక్కున్నారని ఫిర్యాదు చేసిన డాక్టర్ ఫోన్‌ను పోలీసులు పరిశీలించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి ఫోన్‌లో 10 మందికి పైగా మహిళలకు సంబంధించిన వీడియోలు లభించినట్లు సమాచారం. వారిలో అతడి వద్దకు వైద్యం కోసం వచ్చిన మహిళలు, వారి బంధువులేనని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాల్లో

దీపావళి వెలుగులు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ
- పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల
- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..





దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో ‘మన ఇందిరమ్మ ఇళ్ల’ల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్ధిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

డిండికి నీళ్లు తీసుకురావడం

సాధ్యం కాదు: కల్వకుంట్ల కవిత..



ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు చేపడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డ్యామేజ్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్ నగర్‌కు నీళ్లు ఇవ్వడానికే చాలా సమయం పడుతుందని, నల్లగొండకు నీళ్లు రావడం సాధ్యం కాదని తెలిపారు. ఈరోజు (శనివారం) డిండి రిజర్వాయర్‌ను కల్వకుంట్ల కవిత సందర్శించారు.

కోడంగల్ ఎత్తిపోతల టెండర్లపై

కేటీఆర్ సంచలన ఆరోపణలు..



కోడంగల్, నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఎండగట్టారు. సదరు ఎత్తిపోతల పథకానికి రేవంత్ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానిస్తే.. మంత్రి పొంగులేటికి చెందిన కంపెనీ అందులో పాల్గొందని విమర్శించారు.

దీపావళి తర్వాత తెలంగాణ

వ్యాప్తంగా పాదయాత్రలు

దీపావళి అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ‘ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం’ పేరుతో పాదయాత్రలు నిర్వహిస్తామని బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఈ పాదయాత్రలకు జాతీయ నాయకులు ముఖ్య అతిథిలుగా రాబోతున్నట్లు ఆయన తెలిపారు.‘రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే అడ్డుకుంటాం. నల్ల జెండాలతో మా నిరసనను వ్యక్తం చేస్తాం.



ఎల్‌నినో విపత్తుకు ప్రభుత్వమే

కారణమనడం దారుణం: విప్ ఆది శ్రీనివాస్

అబద్ధాలు ప్రచారం చేస్తూ ఇంకెన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు.‘కరోనా సృష్టికర్త కేసీఆర్ అని మేం అనలేమా?.. ఎబోలా సృష్టికర్త హరీష్ రావు అని అనలేమా?.. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ హరీశ్ రావు. ఆయన కళ్ళు ఉండి కూడా.. గుడ్డివాడిలా వ్యవహరిస్తున్నారు.



ఇ.20 పెట్రోల్‌పై మోదీ సమాధానం చెప్పాల్సిందే: రాహుల్ గాంధీ..

న్యూఢిల్లీ:

ఇ.20 పెట్రోల్ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. జు20 పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం మొదలైంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీకి పలు సూటి ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారంటూ కేంద్రంపై ఎంపీ రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్‌లో 20 శాతం మాత్రమే ఇథనాల్ ఉందని కేంద్రం చెబుతుండగా.. వాస్తవంగా అంతకంటే ఎక్కువ మోతాదులో కలుపుతున్నట్లు ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం ఏడు జిల్లాల నుంచి సేకరించిన పెట్రోల్ నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించగా.. ఈ విషయం బయటపడిందని తెలిపారు. మొత్తం 14 నమూనాలకు గానూ 11 నమూనాల్లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉన్నట్లు తేలిందని రాహుల్ వెల్లడించారు. ఈ పరీక్షల్లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఞజూ) పెట్రోల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం (ఞజూ)లో 30.5 శాతానికి మించి ఉన్నట్లు వెల్లడైందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలైన ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎస్‌తో పాటు ప్రైవేటు సంస్థలైన నయారా, షెల్ కంపెనీల పెట్రోల్ నమూనాల్లోనూ నిర్దేశిత 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ ఉందని రాహుల్ ఆరోపించారు. ఆయా కంపెనీల సొంత ప్రయోగశాలలు మాత్రం దీనిని వెల్లడించలేదని విమర్శించారు. పెట్రోల్‌లో అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆగ్రహించారు. దీని వల్ల వాహనాల మైలేజీ తగ్గడంతో పాటు తరచూ మరమ్మతులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అధిక ధర చెల్లించి పెట్రోల్ కొనుగోలు చేస్తున్న ప్రజలకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకుల్లో విక్రయిస్తున్న ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తెలిపే సమాచార వ్యవస్థ కూడా అందుబాటులో లేదని మండిపడ్డారు. దీంతో వాహనదారులకు తాము ఎలాంటి ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నామో తెలుసుకునే అవకాశం లేకుండా పోతోందని విమర్శించారు.పెట్రోల్‌లో వాస్తవంగా ఎంత శాతం ఇథనాల్ కలుపుతున్నారో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. నిర్దేశిత 20 శాతం పరిమితిని మించి కలుపుతున్న కంపెనీలపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిజంగా ఎవరికి ప్రయోజనం కలుగుతోందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాగా, కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన పెట్రోల్ నమూనాల పరీక్షల ఫలితా ల ను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ చేసిన ఈ పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది.

‘ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది’.. బీజేపీపై సోనియా విమర్శలు

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ వల్ల పన్నెండేళ్లుగా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల పనితీరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు లభించడం లేదన్నారు. ఈ నెల 10న తన ఆత్మకథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఓ ఆంగ్ల దినపత్రికకు ఇంటర్వూ ఇచ్చారామె. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం, ప్రముఖ మీడియా సంస్థలపై పట్టు సాధించడం తప్ప.. ఆ పార్టీ చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు.‘ఓటు చోరీ అంశం సహా చాలా విషయాల్లో ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోంది. దేశానికి జరిగిన నష్టాన్ని వారు గుర్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా పోరాడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి మేం పనిచేస్తున్నాం. పార్టీ విజయావకాశాలు రోజురోజుకూ మెరుగవుతున్నాయి’ అని ఆశాభావం వ్యక్తం చేశారు సోనియా. ఇక అత్యవసర పరిస్థితిపై ఆమె స్పందిస్తూ.. నాటి పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఇందిరాగాంధీ స్వయంగా 1977లో ఎన్నికలకు వెళ్లారని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఉల్లంఘనలపై ఆమె తర్వాత బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని పేర్కొన్నారు.సోనియా వ్యాఖ్యలపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ స్పందించారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మరోవైపు.. బీజేపీ నేతలు కూడా ఆమె వ్యాఖ్యలను ఖండించారు.

మత్తుమందు ఇచ్చి లైంగిక దాడులు! కేరళ డాక్టర్ కేసు కొత్త మలుపు

ఇంటర్నెట్ డెస్క్:

అత్యవసర వైద్యం పేరుతో ఫ్లాట్‌కు రప్పించి డాక్టర్‌ను చితకబాది దోపిడీ చేసిన కేసు కొత్త మలుపు తీసుకుంది. తనపై నటులు అతుల్య చంద్ర, బిబిన్ పెరుంబిలి దాడిచేసి రూ.3.5 లక్షల విలువైన వస్తువులు లాక్కున్నారని ఫిర్యాదు చేసిన డాక్టర్ ఫోన్‌ను పోలీసులు పరిశీలించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి ఫోన్‌లో 10 మందికి పైగా మహిళలకు సంబంధించిన వీడియోలు లభించినట్లు సమాచారం. వారిలో అతడి వద్దకు వైద్యం కోసం వచ్చిన మహిళలు, వారి బంధువులేనని పోలీసులు అనుమానిస్తున్నారు. మత్తుమందు ఇచ్చి వారిపై లైంగిక దాడులకు పాల్పడి ఉండొచ్చన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న నటి బంధువు ఇచ్చిన ఫిర్యాదుతో ఆ వైద్యుడిపై అత్యాచారం కేసు నమోదైంది. తనకు మద్యం, మత్తు మందులు ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసిన తర్వాత లైంగిక దాడికి పాల్పడ్డాడని ఇన్ఫోపార్క్ పోలీస్ స్టేషన్‌లో ఆమె అంతకుముందే ఫిర్యాదు చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియోలు ఈ కేసును మరో మలుపు తిప్పాయి. వైద్యుడి ఫోన్‌లో లభించిన వీడియోల్లోని మహిళల వివరాలను గుర్తించడంతో పాటు, వారిపై లైంగిక నేరాలు జరిగాయా? అనే అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. మద్యం మాత్రమే కాకుండా సైకోట్రోపిక్ అనే మందులు కూడా ఇచ్చి మహిళలను స్పృహ లేకుండా చేసి అతను లైంగిక దాడులకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.కాగా..



పోలీసులు శుక్రవారం డాక్టర్ నివాసంలో సోదాలు నిర్వహించారు. అత్యాచారం కేసు నమోదైనప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నాడని వెల్లడించారు. ముందస్తు బెయిల్ కోసం కేరళ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఫోన్‌లో లభించిన డేటా ఆధారంగా మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. కాగా.. ఈనెల 2న కొచ్చిలోని ఓ ఫ్లాట్‌లో తనపై దాడి చేసి రూ.3 లక్షల విలువైన తన రెండు మొబైల్ ఫోన్లతో పాటు ఇతర వస్తువులను దోచుకున్నారని డాక్టర్ చేసిన ఫిర్యాదుపై నటి అతుల్య చంద్ర, నటుడు-నిర్మాత బిబిన్ పెరుంబిలితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ

పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా,

దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో ‘మన ఇందిరమ్మ ఇళ్ల’ల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్ధిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరుపుతున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు: కల్వకుంట్ల కవిత..

నల్లగొండ:

ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు చేపడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డ్యామేజ్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్ నగర్‌కు నీళ్లు ఇవ్వడానికే చాలా సమయం పడుతుందని, నల్లగొండకు నీళ్లు రావడం సాధ్యం కాదని తెలిపారు. ఈరోజు (శనివారం) డిండి రిజర్వాయర్‌ను కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత మాట్లా డుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఉల్పర, శివన్నగూడెంకు నేరుగా గోదావరి నీళ్లు ఇవ్వ వచ్చని చెప్పారు. తాము తీసుకొచ్చిన ప్రతిపాదన ఎలాంటిదో, ఎంత ఉపయోగకరమైనదో ఈ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. అవసరమైతే ఇంజినీర్లతో తనిఖీ చేయించుకోవాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులు నత్తన డకన సాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల సొరంగంలో కార్మికులు మృతిచెందారని ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌ను కొంత నిర్లక్ష్యం చేసిందని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు కవిత చెప్పుకొచ్చారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానం తుపాకులగూడెం వద్దే జరగాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేసుగుర్రం అనుకుంటే కీలు గుర్రం అయ్యిందని, సీఎం రేవంత్ చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, బీఆర్ఎస్ నిద్రమత్తును వదిలిం చాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కవిత కోరారు. మరోవైపు, పంటలు వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఇస్తుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

కోడంగల్ ఎత్తిపోతల టెండర్లపై కేటీఆర్ సంచలన ఆరోపణలు..

ప్రాజెక్టు వ్యయం రూ.6,825 కోట్లకు ఎలా పెరిగింది?

హైదరాబాద్,

కోడంగల్, నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఎండగట్టారు. సదరు ఎత్తిపోతల పథకానికి రేవంత్ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానిస్తే.. మంత్రి పొంగులేటికి చెందిన కంపెనీ అందులో పాల్గొందని విమర్శించారు. ఈ టెండర్లలో పాల్గొన్న మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపై ఉన్న నామమాత్రపు సంస్థలని తెలిపారు. చివరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం సాధించేలా వ్యవహారం నడిచిందని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిందని వివరించారు. వ్యయం ఇంత భారీగా పెరగడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వివరించారు. ఈ ప్రాజెక్టు వ్యయం ఐదు రెట్లు పెరిగిందని సోదాహరణగా చెప్పారు. ప్రజాధనాన్ని ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు కూడా ప్రజలకు అందలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ప్రభుత్వంపై అగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లలో పారదర్శకతకు తావు లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు.ఓ వైపు తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులపై నిప్పులు చెరిగారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచి కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారంటూ ప్రభుత్వంలోని నేతలపై ఆయన విమర్శలు గుప్పించారు.

దీపావళి తర్వాత తెలంగాణవ్యాప్తంగా పాదయాత్రలు: బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,

దీపావళి అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ‘ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం’ పేరుతో పాదయాత్రలు నిర్వహిస్తామని బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఈ పాదయాత్రలకు జాతీయ నాయకులు ముఖ్య అతిథిలుగా రాబోతున్నట్లు ఆయన తెలిపారు.‘రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే అడ్డుకుంటాం. నల్ల జెండాలతో మా నిరసనను వ్యక్తం చేస్తాం. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను రాహుల్ గాంధీ మోసం చేశాడు. భారత్ సమ్మిట్ నిర్వహణకు మేము వ్యతిరేకం కాదు. తెలంగాణకు పరిశ్రమలు, పెట్టుబడులు వస్తే మేము ఆహ్వానిస్తాం. కానీ రైతులను ఇబ్బంది పెడితే మాత్రం ఊరుకోము. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను పక్కనపెట్టి.. ఢిల్లీలో రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి పద్ధతి కాదు. రైతులపై గల బాధ్యతలను మరచి.. రాష్ట్రం కేంద్రంపై నేరాలను నెట్టేందుకు ప్రయత్నిస్తోంది’ అంటూ రాంచందర్ రావు తీవ్రంగా విమర్శించారు.

ఎల్‌నినో విపత్తుకు ప్రభుత్వమే కారణమనడం దారుణం: విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్,

అబద్ధాలు ప్రచారం చేస్తూ ఇంకెన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు.‘కరోనా సృష్టికర్త కేసీఆర్ అని మేం అనలేమా?.. ఎబోలా సృష్టికర్త హరీష్ రావు అని అనలేమా?.. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ హరీశ్ రావు. ఆయన కళ్ళు ఉండి కూడా.. గుడ్డివాడిలా వ్యవహరిస్తున్నారు. కరెంట్ డిమాండ్ ఎక్కువగా ఉన్నా.. మేం రైతులకు కరెంట్ ఇస్తున్నాం. మీ హయాంలో కంటే మేమే రైతులను ఎక్కువగా ఆదుకున్నాం. అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు ఊరుకోరు. కాళేశ్వరం కట్టి గోదావరి నీళ్లను తెలంగాణకు ఉపయోగం లేకుండా చేశారు. కృష్ణా నీటిని పక్క రాష్ట్రానికి రాసిచ్చి తెలంగాణకు మరణ శాసనం రాసింది ఎవరు.. కేసీఆర్ కాదా..’ అంటూ విప్ శ్రీనివాస్ నిలదీశారు.

మహిళా సంఘాలకు డ్రోన్లు

రైతులకు సాంకేతికతను చేరువచేయడమే లక్ష్యం

చొప్పదండి(కరీంనగర్): డిజిటల్ వ్యవసాయంలో భాగంగా గ్రామీణ మహిళల ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని తీసుకువచ్చింది. వ్యవసాయ ఆధారిత ఉపాధి మార్గంగా మహిళలు జీవితాల్లో మార్పు తేవడంతో పాటు ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మహిళా సాధికారిత, వ్యవసాయం లో ఆధునికత, నైపుణ్య అభివృద్ధితో పాటు గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి డ్రోన్ దీదీ నూతన అవకాశాలను కల్పిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుండగా ఆసక్తి ఉన్న మహిళా సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చు.డ్రోన్ సేవలు

సబ్సిడీపై అందే డ్రోన్లతో ఎస్‌హెచ్‌సీ గ్రూపులు వ్యవసాయంలో రైతులకు సహా యకారిగా పనిచేస్తాయి. ప్రతియేటా కనీ సం లక్ష రూపాయల ఆదాయాన్ని పొం దుతాయి. పంట పొలాలపై ఎరువులు, పురుగు మందుల పిచికారితో పాటు పంట సర్వేలు, మ్యాపింగ్, డేటా అనాలసిస్ లాంటి పనులను డ్రోన్ ద్వారా సంఘాల సభ్యులు నిర్వహిస్తారు. వ్యవసాయాధారిత డ్రోన్ ద్వారా సంఘాలకు ఆదాయంతో పాటు మహిళల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయి.పస్తుతం పంట పొలాలకు ఎరువులు, పురుగు మందుల పిచికారి కోసం రైతులు డ్రోన్లను ఉపయోగి స్తున్నారు. ఎకరానికి 300 నుంచి 500 రూపాయల వరకు డ్రోన్ ఆపరేటర్లు చార్జి చేస్తున్నారు. డ్రోన్ ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం తెచ్చిపెట్ట నుంది. స్వయం సహాయక గ్రూపులు నమో డ్రోన్ దీదీ కోసం వ్యవసాయ శాఖ లేదా కృషి విజ్ఞాన కేంద్రాలను సంప్రదించాలి.

నమో డ్రోన్ దీదీ లాభాలు

ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 15 వేల మహిళా గ్రూపులకు డ్రోన్లను అందించనున్నారు. ప్రతి డ్రోన్ కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందజేస్తుంది. గరిష్టంగా రూ. 8 లక్షల వరకు డ్రోన్ కొనుగోలుపై సబ్సిడీ అందుతుంది. మిగతా డబ్బులను అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ ద్వారా 3 శాతం వడ్డీపై రుణం అందజేస్తారు. పథకానికి ఎంపికైన సంఘ సభ్యులకు డ్రోన్ నడిపేందుకు శిక్షణ అందిస్తారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో డ్రోన్‌ను సంఘాలకు అందజేస్తారు. డ్రోన్ శిక్షణ కోర్సును డీజీసీఏ అంగీకరిస్తుంది. రైతులకు డ్రోన్ ద్వారా సేవలందించేందుకు వ్యవసాయ శాఖ మహిళా సంఘాలకు మద్దతు ఇస్తుంది. డ్రోన్ తయారీ దారులు, శిక్షణ సంస్థలు, వ్యవసాయశాఖ కూడా సంఘాలకు సహకారం అందిస్తాయి.

మాసనగారి సుమలత బి ఏ మెదక్ డీసీసీ ఎస్ సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా. నియామక పత్రం అందచేసిన జిల్లా అధ్యక్షులు మహేందర్ గారు ఉ మెదక్ ఎమ్మెల్యే శ్రీ,గౌ, రోహిత్ గారు మరియు టీపీసీసీ ఎస్ సి డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీ . నాగరాజు గారు . తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మెన్ ఎమ్మెల్యే శ్రీ, గౌ కావంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాలమేరకు నామీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారికి, రాష్ట్ర మంత్రివర్యులు



దామన్నా గారికి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి మెదక్ పార్లమెంట్ ఎస్ సి డిపార్ట్మెంట్ ఇంచార్జి కొమ్ము విజయ్ కుమార్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారికి. మరియు సీనియర్ నాయకులందరికి ధన్యవాదములు తెలియచేస్తున్నాను

జై కాంగ్రెస్ జై భీమ్ జై సంవిధన్

కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రజా పక్షపాతి ఎం.ఏ. సిరాజ్ ఖాన్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి! ?

కాంగ్రెస్ పార్టీకి అత్యంత నమ్మకస్తుడిగా, దేవరకొండ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న లీడర్ మన సిరాజ్ ఖాన్ గారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా వెన్నుచూపకుండా దేవరకొండ ప్రాంతంలో కాంగ్రెస్ బలోపేతానికి ఆయన ఎనలేని సేవలందించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ, మైనారిటీల గళాన్ని వినిపిస్తున్న సిరాజ్ ఖాన్ గారి సేవలను గుర్తించి, రాబోయే ఎమ్మెల్సీ కోటాలో ఆయనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని,



సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కోరుతున్నారు.

పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా నిలకడగా జెండా మోసిన నిజమైన నిబద్ధత గల నాయకుడు సిరాజ్ ఖాన్ గారు

నిరుపేదల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఆయన సేవలను గౌరవించి, మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ అధిష్టానం సిరాజ్ ఖాన్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పెద్దపీట వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం

మీ

దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు

ముస్లింలకు రాజకీయంగా ప్రాతినిధ్యం లేదా? కాంగ్రెస్ ప్రభుత్వంపై మౌలానా తీవ్ర అసంతృప్తి

తెలంగాణలో ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో లేదని మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ వ ఖాసిమీ ఆగ్రహంగవర్నర్ కోటాలో ఖాళీ అవుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కనీసం ఒకటి ముస్లింకు కేటాయించాలని డిమాండ్

కాంగ్రెస్‌కు అండగా నిలిచిన ముస్లిం సమాజానికి రాజకీయ పదవుల్లో మాత్రం అన్యాయమేనా అంటూ ప్రశ్న

ముస్లింల ఓట్లు కావాలి.. కానీ రాజకీయ పదవుల్లో వాటా ఇవ్వరా అంటూ కాంగ్రెస్ నాయకత్వానికి సూటి ప్రశ్న

కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ముస్లిం నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్

పాత చైర్మన్ల పదవీకాలం పొడిగించొద్దు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని స్పష్టమైన విజ్ఞప్తి

మైనారిటీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలి బడ్జెట్ కేటాయింపుల్లో మైనారిటీలకు న్యాయం చేయాలని డిమాండ్

పెండింగ్‌లో ఉన్న మైనారిటీ సబ్సిడీ పథకాలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ముస్లిం అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడమే కాదు గెలిపించే బాధ్యత కూడా మంత్రులు, పార్టీ నాయకత్వం తీసుకోవాలని వ్యాఖ్య

ముస్లిం అభ్యర్థి ఓటమికి పార్టీ నాయకత్వం సహకరించకపోవడమే కారణమైతే సంబంధిత మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని సంచలన డిమాండ్

రాజ్యసభలో ప్రాతినిధ్యం కోరినా పట్టించుకోలేదు.. ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ నిర్లక్ష్యమేనా అంటూ అసంతృప్తి.

ముస్లింల రాజకీయ, విద్యా, ఆర్థిక హక్కులకు న్యాయం జరగకపోతే కాంగ్రెస్‌తో భవిష్యత్ రాజకీయ వ్యూహంపై పునరాలోచిస్తామని జమీయతుల్ ఉలమా స్పష్టీకరణ.

ముస్లిం ఓట్లతో అధికారం ముస్లింలకు రాజకీయ అధికారంలో వాటా ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర జామియత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు --మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ వ ఖాసిమీ



ఈ దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలి. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.



దేవరకొండ నియోజకవర్గంలోని సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు ప్రజలతో కలిసి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో వెలిగే దీపాలు ప్రతి కుటుంబంలో కొత్త వెలుగులు నింపాలి.

ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు!

మీ నేనావత్ బాలునాయక్

శాసనసభ్యులు, దేవరకొండ నియోజకవర్గం.

ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండల ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు



ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండల ప్రజలందరికీ, మీ కుటుంబ సభ్యులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.

ఈ దీపావళి మీ ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని, మీ కుటుంబాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

నా చిన్న విజ్ఞప్తి

దీపావళి వేడుకలను ఆనందంగా జరుపుకునే సమయంలో చిన్నపిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి. టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోండి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చేలా చూడండి.

శబ్ద కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుందాం. మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగిస్తూ పర్యావరణహితమైన దీపావళిని జరుపుకుందాం.

మన ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు... మన పండుగ ప్రకృతికి హాని చేయకూడదు.

ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త వెలుగులు, మరెన్నో విజయాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.

మరోసారి ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండల ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు

మీ

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,
డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్ సూర్య హాస్పిటల్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మెదక్ జిల్లా ముఖ్య సదస్సు

నేడు 07-11-2026 నాడు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ముఖ్య సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నూతన అధ్యక్షునిగా జమునగాల్ల కుమార్ మాదిగ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జమునగల్ల కుమార్ మాదిగ గారు మాట్లాడుతూ నిత్యం మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యత కోసం పనిచేస్తానని మాదిగలకు ఎక్కడైనా అవమానం జరిగితే పోరాడుతా అని జాతి పట్ల గౌరవంతో ముందుకు పోతానని అన్నారు, జిల్లా సదస్సులో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుర ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర పఉపాధ్యక్షులు కార్యదర్శి ఎర్ర లింగం మాదిగ సంజీవులు మాదిగ,



బాబు మాదిగ, శీను మాదిగ, రూప్లనర్సింలు, మాదిగ ఫోటలు ఆనంద్ మాదిగ చెవిటి శ్రీనివాస్ మీఖీ మెదక్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాదిగ, మనోజ్ కుమార్ మాదిగ లచ్చిగాళ్ల దేవయ్య, పృథ్వి మాదిగ, లక్ష్మణ్ మాదిగ ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

బాబా నగర్ దర్గా సలానా జషన్ సందల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్.ఆర్. మోహన్ గారు






గౌరవనీయులు దర్గా హజ్రత్ సయ్యద్ మహమ్మద్ షావలి సర్కార్ దర్గా పెద్దలు శ్రీ షేక్ అహ్మద్ ఖాద్రి గారు, శ్రీ షేక్ అమీర్ గారు మరియు కమిటీ సభ్యులు, రేపు 10వ తేదీన బాబా నగర్ దర్గా వద్ద నిర్వహించనున్న పవిత్ర సలానా జషన్ సందల్ కార్యక్రమానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ గారిని ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.

ఈ పవిత్ర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ

హెచ్.ఆర్. మోహన్

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి



నేడు శ్రీనివాస రామానుజన్ జయంతి

గొప్ప గణిత శాస్త్రవేత్త, గణితమే జీవితంగా గడిపి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావి

శ్రీనివాస రామానుజన్ జయంతి ????


సందర్భంగా వారికివే మా ఘన నివాళులు

మీ

కట్టెబోయిన అనిల్ కుమార్‌లి

ూ.ఖ ఫౌండేషన్ చైర్మన్ ఉ హైకోర్టు న్యాయవాది

నాగార్జునసాగర్ నియోజకవర్గం



RNI.No. TELTEL/2010/32434
అభ్యుదయ కిరణం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

కరవు కోరల్లో తెలంగాణ!



తెలంగాణ తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నది. వర్షాలు తగ్గాయి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన నీటి ప్రాజెక్టులైన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, సింగూర్, నిజాంసాగర్, శ్రీరామ్ సాగర్ జలాశయాల్లో నిల్వలు క్షీణిస్తున్నాయి. రాబోయే వేసవిని తలుచుకుంటేనే ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ సమయంలో ప్రతి నీటి చుక్కనూ పొదుపు చేయాలని ప్రభుత్వం, అధికారులు ప్రజలకు ఒకే సందేశం ఇస్తున్నారు. రైతాంగం జలవనరులకు తగినట్టుగా తక్కువ ఆరుతడి పంటలనే వేయాలని కోరుతున్నారు. ప్రకృతి ప్రకోపం అన్నదాతల పాలిట శాపంగా మారుతున్నది. ఒకవైపు తుఫానులు, మరోవైపు కరవులు వెరిసి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. అకాల వర్షాలు, వరదలు, ఈదురు గాలులు పంటలను నేలమట్టం చేస్తుంటే, వర్షాభావం చేలలో నెర్రలు విచ్చుకునేలా చేస్తోంది. దినపత్రికలు చదవండి స్థానిక వార్తలు చదవండి నెలల తరబడి శ్రమించి, పెట్టుబడుల కోసం అప్పులు చేసి, పంట చేతికందుతుందన్న ఆశతో ఎదురుచూసే రైతుకు ప్రకృతి వైపరీత్యాలు కన్నీటినీ మిగులుస్తున్నాయి. భూగర్భ జలాలు పడిపోయాయి. నీటి కొరత కారణంగా ఖరీఫ్ సాగు విస్తీర్ణం 126.06 లక్షల ఎకరాలకు పడిపోయింది. వరి సాగు 18% పడిపోయింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఇప్పటికే 12.5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపింది. కరవు పరిశీలనలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో రైతులు అసలు పంటలే వేయలేని పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు. కరవు ప్రభావం పంటలు వేసిన రైతులకే పరిమితం కాదని, సాగు చేయలేకపోయిన రైతులు, వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలను ఆదుకునే సమగ్ర సహాయ ప్యాకేజీ, పంట నష్టంతోపాటు పశుసంపద, వ్యవసాయ పనిముట్లు, నీటిపారుదల సదుపాయాలు, గ్రామీణ మౌలిక వసతులు దెబ్బతినడం రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టినవి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులను ఆదుకోవడం కేవలం ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలకు సంబంధించిన అంశం కాదు. అది పాలకుల రాజ్యాంగబద్ధమైన బాధ్యత, సామాజిక న్యాయానికి నిదర్శనం. దేశ ఆహార భద్రతకు సంబంధించిన అత్యవసర కర్తవ్యం. ఉపశమనం ఇవ్వని అగ్నివీర్ మార్పులు భూగోళం వేడెక్కుతున్నది. వాతావరణం తన సహజ సమతుల్యతను కోల్పోతున్నది. ఈ నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం మరింత ఆందోళన కలిగిస్తున్నది. 2026 ద్వితీయార్ధంలో ఉగ్రరూపం దాల్చిన ఎల్‌నినో పరిస్థితులు ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో కరువు, తీవ్రమైన వేడి, అగ్ని ప్రమాదాలు, అసాధారణ వర్షపాత ముప్పులను పెంచే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ సంవత్సరం జనవరి నుండే ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షపాతం తీరులో మార్పులు, తీవ్రమైన వాతావరణ సంఘటనల పునరావృత మవుతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దానితో వ్యవసాయానికి కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దీనితో వర్షాలు ముఖం చాటేయడంతో తెలంగాణలో అనేక మండలాలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినవి. కరవు కోరలో సాగు విస్తీర్ణం తగ్గిపోవడం, విత్తనాలు, ఎరువులు, కూలీలపై పెట్టిన పెట్టుబడును వృథా కావడం, భూగర్భ జలమట్టాలు పడిపోవడం వంటి పరిణామాలు రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయి. తుఫాను వచ్చినా, కరవు కమ్ముకున్నా చివరికి నష్టాన్ని భరించాల్సి వస్తున్నది మాత్రం అన్నదాతలే. ఈ దుస్థితికి తాత్కాలిక ఉపశమన చర్యలు మాత్రమే సరిపోవు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే వ్యవసాయ వ్యవస్థను నిర్మించడంతోపాటు నష్టపోయిన రైతును తిరిగి నిలదొక్కుకునే అవకాశం కల్పించాలి. శ్రీశ్రీ =ుు – డెమోక్రాట్ల పదగనీడలో ట్రంప్ రాష్ట్రంలో సగటు భూగర్భ జలాలు 8.28 మీటర్ల లోతులో ఉన్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో పోల్చితే 3.86 మీటర్ల మేర నీటిమట్టం పడిపోయింది. బాగా నీటిమట్టం పడిపోయిన జిల్లాలలో వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ జిల్లాలో 7.37 మీటర్ల నుండి 11.96 వరకూ పడిపోయాయని వాతావరణ, భూగర్భం నిపుణులు తెలుపుతున్నారు. రాష్ట్రంలో గత పది ఏళ్లలో (2016– 2025) అక్టోబర్ నెలలో నమోదైన సగటు నీటిమట్టాలతో ప్రస్తుత పరిస్థితిని పోల్చినప్పుడు మరింత ఆందోళనకరమైన అంశాలు వెలుగులోనికి వచ్చాయి. రాష్ట్రంలోని 621 మండలాలకు గాను 554 మండలాలలో 89% భూగర్భ జలాలు పడిపోయాయి. 20మీటర్లకు మించి లోతులో భూగర్భ జలాలు ఉన్న ప్రాంతాలు విస్తీర్ణం 478 చతురపు కిలోమీటర్ల నుంచి 2040 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక సేవలు మ్యాప్‌లు చూడండి ఆన్‌లైన్ వార్తాపత్రిక సేవలు మరోవైపు 2026 జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు (వానాకాలం) రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 831 మీటర్లు కాగా, వాస్తవంగా 625 మిల్లీమీటర్లు మాత్రమే (24%లోటు) నమోదయింది. మొత్తం 33 జిల్లాలకు గాను 11 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, మిగిలిన 22 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయింది. జిల్లాల వారీగా గమనిస్తే జోగులాంబ గద్వాల జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 50 శాతం తక్కువగా నమోదయింది.

మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ా% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హోండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖర్చులతో సతమతం

అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు బ్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ లీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.



న్యూఢిల్లీ :

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ”ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి.” అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అభ్యుదయ కిరణం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

కాగితం విలాస వస్తువు కాదు

తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు

ఎంఎస్ఎఫ్ గ్రామ, మండల, కాలేజీ ల సంక్షేమ హాస్టల్ సంస్థగత నిర్మాణంకై కామారెడ్డి జిల్లా కేంద్రం పద్మశాలి భవనంలో ఎమ్ ఆర్ పి ఎస్ ఎమ్ ఎస్ ఎఫ్ ఎమ్ ఎమ్ ఎస్ ఎమ్ ఎస్ ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంఈ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జీ మంథిని సామెల్ మాదిగ సమన్వయం చేయడం జరిగిందిసమావేశ అనంతరం ముఖ్యమైన





వక్తలు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామ గ్రామాన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎమ్ ఎస్ ఎఫ్ నిర్మాణం బలోపేతం చేసుకొని మనం సంధించుకున్న వర్గీకరణ ఫలాలను అందుకొని వాటి ధ్వారా ఆర్థికంగా విద్యపరంగా ఉద్యోగ పరంగా రాజకీయ పరంగా ఫలాలను పొందాలి కాబట్టి మాదిగ విద్యార్థులు బాగా చదువుకొని పెద్ద పెద్ద స్థాయిలో ఉండాలి

ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ దుప్పెల్లి అనిల్, ఎమ్ ఎస్ ఎఫ్ ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జీ బైరుపోగు శివ మాదిగ ఎమ్ ఎమ్ ఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు యుమున, రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, పద్మ, ఎమ్ ఆర్ పి ఎస్ కామారెడ్డి సీనియర్ నాయకులు బట్టు వెంకటరాములు పద్మారాం, రంగన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

బోడ సునీల్ మాదిగ
ఎమ్ ఆర్ పి ఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ

చెరువులు, కుంటలకు కృష్ణా జలాలు చేరడంతో జలకళ

కేతపల్లి:

నకిరేకల్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలకు కృష్ణా జలాలు చేరడంతో జలకళ సంతరించుకుంది. ముఖ్యంగా కేతపల్లి మండలంలోని పలు గ్రామాల చెరువులు నీటితో కళకళలాడుతూ అలుగులు పారుతున్నాయి. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్యకు ఉపశమనం కలగడంతో పాటు భూగర్భ జలమట్టాలు పెరిగే అవకాశం ఏర్పడింది.ఈ నేపథ్యంలో కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలోని నల్లచెరువు వద్ద గ్రామస్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణా జలాలను గ్రామ చెరువులకు మళ్లించడంలో కృషి చేసిన





ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి చిత్రపటానికి పుష్పాభిషేకం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజార్ల శంభయ్య, గ్రామ సర్పంచ్ శ్రీ బొజ్జ సుందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం గారి ప్రత్యేక చొరవ, ముందస్తు ప్రణాళికతో కృష్ణా జలాలను ఐటిపాముల చెరువు ద్వారా కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాల చెరువులు, కుంటలకు మళ్లించి నీటిని అందిస్తున్నారని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలు తీరడంతో పాటు పశువులకు నీటి లభ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ముందుచూపుతో చెరువులను నీటితో నింపడం అభినందనీయమన్నారు. చెరువుల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు మెరుగుపడి, బోర్లు, బావుల్లో నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తగ్గడంతో పాటు పశువుల అవసరాలకు కూడా నీరు అందుబాటులో ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు.గ్రామాల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కృష్ణా జలాలను చెరువులకు మళ్లించిన ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లచెరువు వద్ద పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే గారి చిత్రపటంపై పూలు చల్లి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఈ ఏడాది దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇళ్లలోనే



నకిరేకల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు, సర్పంచ్ లకు విజ్ఞప్తి

ఈ ఏడాది దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అందరు ప్రజాప్రతినిధులను కోరడం ఐనది

వేముల వీరేశం
ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు



పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారి కార్యక్రమ వివరాలు

తేదీ: 08-11-2026 ఉదయం 08:00 గంటలకు పాలకుర్తి గ్రామంలో కమ్మగాని స్వాతి శోభన్ బాబు గారి మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు కార్యక్రమంలో పాల్గొననున్నారు





సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ బీమా కు శ్రీకారం

19 వ తేదీనే ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం.
20 నుంచి 30 వరకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు.
ఎస్సీ, ఎస్టీ కమిషన్ రద్దుకు క్యాబినెట్ ఆమోదం.
ఎస్సీ ఎస్టీలకు వేర్వేరు కమీషన్లు ఏర్పాటు.
ఫైర్ సర్వీస్ యాక్ట్ -1999 సవరణకు ఆమోదం
న్యాయశాఖ లో 136 పోస్టుల భర్తీ
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గఎ
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ రాయిశెట్టి ఉపేందర్‌ను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతి రెడ్డి గారు

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన తొర్రూరు మన ప్రగతి జర్నలిస్ట్ రాయిశెట్టి ఉపేందర్‌ను ఈ రోజు తిరుపతి రెడ్డి పరామర్శించారు.

ఈ సందర్భంగా ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఉపేందర్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి చిట్టిమల్ల మహేష్ అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి మరియు బీఆర్ఎస్ 6వ వార్డు మాజీ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న తదితరులు ఉపేందర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కోవడం జరిగినది.



ప్రతి ఇంటా దీపాల వెలుగులు నిండాలి..

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ,నవంబరు 7 (మన ప్రజాశక్తి):రాష్ట్ర ప్రజలందరికీ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ప్రతి ఇంట్లో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, విజయాలు సిద్ధించాలని, లక్ష్మీదేవి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పచ్చటి బాణసంచాతో సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని మంత్రి కోరారు.



అందరికీ దీపావళి శుభాకాంక్షలు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా, ఈరోజు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖసంతోషాల వెలుగులు



నిండాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

ఎంతోమంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా ఆనందజ్యోతులు వెలగాలని ఆకాంక్షిస్తూ మీ అందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు.

ఈ సందర్భంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే నేటి బాలలే రేపటి మన సమాజానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి భవిష్యత్తు.

మీ అందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ

మీ
గాదె శివ
కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
శివ జ్యోతి ఫౌండేషన్ చైర్మన్

ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

పీఏ పల్లి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.. మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం, గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ

నల్లగొండ/పీఏ పల్లి, నవంబర్ 7 (అన్వేషనేత్రం ప్రతినిధి):ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పీఏ పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించడంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు భూమిపూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మండలంలోని అంగడిపేట గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాంపురం గ్రామంలోని నేనావత్ తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, రైతులతో మాట్లాడి వారి భూ సమస్యలను తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిల్లిగుండ్ల తండా గ్రామంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.13 లక్షల నిధుల విషయమై జిల్లా కలెక్టర్‌తో ప్రజల సమక్షంలోనే ఫోన్ ద్వారా మాట్లాడారు. పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ఇతర సమస్యలను కూడా అడిగి తెలుసుకుని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం మాదారిగూడెం గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రంగారెడ్డి గూడెం గేటు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రజల సమక్షంలోనే ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సులు ఆగేలా సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన డీఎం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పిల్లిగుండ్ల తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేర్మటి సతీష్ రెడ్డి, ఏవీ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మద్దిమడుగు రామస్వామి, తేరా సత్యం రెడ్డి, వంగాల ప్రతాపరెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, బోడ్య నాయక్, తూటిపల్లి నగేష్, మావిల్ల లక్ష్మీనారాయణ, రామావత్ చిరంజీవి, నేనావత్ అనిత లక్ష్మణ్, ఇస్లావత్ బుజ్జి నాగు నాయక్, రాగం అంజయ్య, రామావత్ నారాయణ, మండల సర్పంచులు, ఉపసర్పంచులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.









తుంగతుర్తి నియోజకవర్గం

ఇటుకులపాడ్: గ్రామానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ అంబాటి అంజయ్య గారి దశదిన కర్మ కార్యక్రమం, పెర్కకొండారం వై.ఎన్. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు హాజరై, దివంగత అంబటి అంజయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా

రామన్నపేట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం జరగగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొని మండలంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ ఓ ఎంపీడీఓ, మరియు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







నకిరేకల్:

నకిరేకల్ పట్టణం 12 వార్డ్ కు చెందిన అక్తర్ అలీ గారు బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందగా, ఈరోజు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏల్ వెంకటేశ్వర్లు ఖమ్మం ఎమ్ ఆర్ పి ఎస్ దళిత రత్న అవార్డు గ్రహీత: ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర సూర్యాపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే శ్రీ జగదీశ్ రెడ్డి గారి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఏల్ వి ఆర్ గారు అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం సంఘ నాయకులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాలోజి సురేష్, అడప ప్రవీణ్ కుమార్ దళిత రత్న అవార్డు గ్రహీత దళిత బంధు చింతకాని మండలం 26 గ్రామ పంచాయతీలలో దళిత బంధు కొంతమందికి మూడు లక్షల నాలుగు లక్షల ఐదు లక్షల దాకా రావాల్సింది ఉంది ఎస్సీ లో ఉన్నటువంటి 59 ఉపకులాలకు రావలసిన దళిత బంధు మిగిలిన డబ్బులు వెంటనే మంజూరు చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల సబ్బులాన్లు నిధులు వెంటనే మంజూరు చేయాలని శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారికి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఏల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ తరపున అన్న గారికి వివరించడం జరిగినది





నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఎనుముల రాకేష్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది



250 గజాల స్థలం కోసం సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు నిర్వహించండి. డా. పిడమర్తి రవి పిలుపు...

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు డా. పిడమర్తి



రవి పిలుపునిచ్చారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసికట్టుగా పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలనే ప్రధాన డిమాండ్‌ను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని, వారి త్యాగాలు, పోరాటాలు, కష్టాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమ ఫలాలు అందాల్సిన అవసరం ఉందన్నారు.కాబట్టి వ్యక్తిగత విభేదాలు, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులందరూ ఒకే వేదికపైకి వచ్చి 250 గజాల స్థలం సాధన కోసం తమ ఐక్యతను చాటాలని డా. పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు.

ములుగు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముష్నేపల్లి కుమార్ గౌడ్‌కు గౌడ కులస్తుల ఘన సత్కారం



?(ములుగు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 07, 2026)

?తాడ్వాయి మండలానికి చెందిన గౌడ కులస్తులు ఐక్యంగా ములుగు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ముష్నేపల్లి కుమార్ గౌడ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, రాజకీయంగా మరియు సామాజికంగా తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న కుమార్ గౌడ్ నాయకత్వం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, తాడ్వాయి మండల గౌడ సంఘం సభ్యులు మరియు గౌడ కుల పెద్దలు పాల్గొన్నారు.

పుస్తకం మనిషికి మంచి నేస్తం: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

?(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 07, 2026)

?పుస్తకం మనిషికి మంచి నేస్తమని, జీవితాంతం జ్ఞానాన్ని అందించే గొప్ప సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని అశోక భవన సముదాయంలో ఉన్న నవచేతన పుస్తక మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసార మాధ్యమాలతో మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి మరియు సృజనాత్మకత పెంపొందడంతో పాటు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక యుగంలో చరవాణుల (సెల్ ఫోన్ల) ప్రభావం పెరుగుతున్నప్పటికీ పుస్తక పఠన ప్రాధాన్యత తగ్గలేదని, విద్యార్థులు మరియు యువత ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు.



?అనంతరం పుస్తక ప్రదర్శనలోని వివిధ విభాగాలను సందర్శించి పలు పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించడంతో పాటు నచ్చిన పుస్తకాలను స్వయంగా కొనుగోలు చేశారు. పుస్తక పఠన సంస్కృతిని ప్రోత్సహిస్తున్న నవచేతన పుస్తక మందిర నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘం అధ్యక్షుడు వేముల నాగరాజు, అనుభవజ్ఞులైన పాత్రికేయులు గడ్డం కేశవమూర్తి, గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ, వేణుమాధవ్, తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో కరువు పరిస్థితులు: బిఆర్ఎస్ దామెర మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 07, 2026)



?కాళేశ్వరం ప్రాజెక్టు మరియు 141 టీఎంసీల రిజర్వాయర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత మరియు నిర్లక్ష్యం వల్లే తెలంగాణ రాష్ట్రం కరువు బారిన పడిందని బిఆర్ఎస్ దామెర మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. గతంలో 2014-15లో తెలంగాణలో పండిన పంటల విలువ 45 వేల కోట్లుగా ఉంటే, కాళేశ్వరం ప్రాజెక్టు లేని సమయంలోనే 2018-19 నాటికి అది 75 వేల కోట్లకు చేరిందని గుర్తుచేశారు. ఆ తర్వాత కాళేశ్వరం నీటితో 2023-24 నాటికి ఏకంగా 1.16 లక్షల కోట్ల విలువైన పంట దిగుబడితో రాష్ట్రం చారిత్రాత్మక రికార్డు సృష్టించిందని తెలిపారు.

?అన్ని వసతులు మరియు సాగునీటి వ్యవస్థలు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల కాలంలో పంటలు వేయవద్దని చెప్పడం, సాగు నీరందక పంటలు ఎండిపోవడం, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురుకావడం ప్రభుత్వ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. వర్షపాతం సరిగ్గా ఉన్నప్పటికీ నీటి నిర్వహణ తెలియక కరువు వచ్చిందని చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో తెలంగాణ ప్రజలు తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నా రైతులను కష్టాల్లోకి నెట్టిన కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజలు తిరగబడతారని ఆయన స్పష్టం చేశారు.

చెరువు శిఖం భూముల కబ్జాపై ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ఆగ్రహం: కోర్టు నోటీసులపై స్పందన

(ఆత్మకూర్ – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 07, 2026)



గ్రామ చెరువు శిఖం భూముల కబ్జా వ్యవహారంలో పరకాల సివిల్ కోర్టు నుంచి వచ్చిన ఇన్‌జంక్షన్ ఆర్డర్‌ను కోర్టుపై ఉన్న గౌరవంతో స్వీకరించినట్లు ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు, హౌస్ బుజర్గ్ గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్ షేక్ సలీం పాషా తెలిపారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. గ్రామంలోని చెరువు శిఖం భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన ముక్క సుధాకర్, ధనుంజయ్ అనే వ్యక్తులు తమ సొంత భూమినే ఆక్రమిస్తున్నామంటూ అబద్ధపు ఆరోపణలతో సివిల్ కోర్టులో పిటిషన్ వేశారని మండిపడ్డారు. నకిలీ పట్టా పత్రాలు సృష్టించి ప్రభుత్వం వద్ద ఉద్యోగాలు చేసి పెన్షన్లు పొందుతూ ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న వారికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకుడు మైదం రవి మాట్లాడుతూ, అణగారిన వర్గాల రైతులకు చెరువు శిఖం భూములు పట్టాలు కావని చెప్పి అగ్రకులాలకు విక్రయించి సొమ్ము చేసుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా తమ తప్పిదాలను సరిదిద్దుకోవాలని, లేని పక్షంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.



మహబూబాబాద్ పార్లమెంటు ఏస్సి సెల్ కమిటీ ఇన్చార్జిగా నన్ను నియమించిన టిపిసిసి ఏస్సి సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ శాసన సభ్యులు శ్రీ. డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారికి, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, ధనసరి సీతక్క గారికి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ గారికి, పరకాల శాసన సభ్యులు శ్రీ. రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ. దొమ్మాటి సాంబయ్య గారికి మరియు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులందరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, నాపై నమ్మకంతో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎస్సి సెల్ జిల్లా కమిటీల ఇన్చార్జిగా నేను నియామకం కావడంపట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎస్సి సెల్ కమిటీల బలోపేతం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలి -- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లా నవంబర్ 07 అన్వేషనేత్రం:-



నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్ -- ఎస్పీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో 118 పరుగులతో ఎస్పీ జట్టు విజయం సాధించింది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్పీఐ సీఎస్ఆర్ నిధులు రూ.1.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్‌ను ప్రారంభించారు.



కార్తీకోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి ఆహ్వానం.. పోస్టర్ ఆవిష్కరణ





నల్లగొండ /హైదరాబాద్, నవంబరు 7(అన్వేషనేత్రం ప్రతినిధి):

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 22 వరకు కొండపైన ఉత్తర మాడ వీధిలో నిర్వహించనున్న కార్తీకోత్సవాలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆహ్వానించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి భవాని శంకర్ శనివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఉత్సవాలకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీకోత్సవం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

చీకట్లను తొలగించి ప్రతి ఇంటా వెలుగులు నిండాలి

ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి.. పర్యావరణ హితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలి: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ /హైదరాబాద్, నవంబర్ 7 (అన్వేషనేత్రం ప్రతినిధి):



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. చీకటిని పారద్రోలి వెలుగులు నింపే ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలు, ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని కోరుకున్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దీపావళి వేడుకలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.




"నాయకుడి విజయం వెనుక.. నడిపించే యువత బలం ఉంటుంది. పిల్లిగుండ తండ మహిళా సంఘ భవనాన్ని ఘనంగా ప్రారంభించిన గౌరవనీయులు సర్పంచ్ శ్రీ ఇస్లావత్ బుజ్జి నాగ నాయక్ గారికి అభినందనలు. సర్పంచ్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించిన యువ నాయకులు ఇస్లావత్ కళ్యాణ్ నాయక్, అభి, లాలూ, హేమంత్ మరియు గ్రామ యువతకు ధన్యవాదాలు. మన తండ ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ శతకోటి వందనాలు!"



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

మరో సిరీస్ నుంచి హార్దిక్
పాండ్యా అవుట్


ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ– ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత–ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA



వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

అతనికి నేను
ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434